క్లుప్తంగా

స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం



అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కమిషనర్ సత్యవేణి

రాజమహేంద్రవరం సిటీ: స్పందనలో వచ్చిన ప్రతి అర్జీ క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా సత్వరం పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సత్యవేణి అన్నారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగిన స్పందనలో ప్రజల నుంచి 32 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సత్యవేణి మాట్లాడుతూ అర్జీల సత్వర పరిష్కారం కోసం అధికారులు, సిబ్బంది జవాబుదారీతనంతో సేవలందించాలని ఆదేశించారు. ఉపాధి కోసం, డ్రైనేజీ, సీఎం రిలీఫ్‌ఫండ్ మంజూరు, భూ సర్వే వంటి సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించినట్టు తెలిపారు. ఎస్ఈ పాండురంగారావు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు

కంబాలచెరువు: స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో పీజీ రసాయన శాస్త్రం కోర్సు పూర్తి చేసిన ఏడుగురు విద్యార్థులకు నాట్ కో ఫార్మా కంపెనీలో ఉద్యోగాలు లభించాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామచంద్రరావు సోమవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులు హైదరాబాద్‌లోని నాట్‌కో ఫార్మా కంపెనీలో ఏఆర్‌డీ సెక్షన్‌లో పనిచేస్తారన్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను రసాయనశాస్త్ర విభాగాధిపతి టి.శ్రీనివాసరావు, డాక్టర్ నరసింహమూర్తి, డాక్టర్ బి.మల్లికార్జున, డాక్టర్ ఎం.త్రినాథ్ అభినందించారు.

రామాయణంలో అనేక ధర్మసూక్ష్మాలు



సామవేదం షణ్ముఖశర్మ

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): రామయణంలో అనేక ధర్మ సూక్ష్యాలు ఉన్నాయని సామవేదం షణ్ముఖ శర్మ అన్నారు. సోమవారం హిందూ సమాజంలో బాలకాండలోని పలు అంశాలను వివరించారు. విశ్వామిత్రుడు గొప్ప వక్త, రాముడు గొప్పశ్రోత. యాగ సంరక్షణకు తనతో వస్తున్న సోదరులకు ఆ మహర్షి అనేక రమ్యమైన కథలను తీర్థవిశేషాలను వివరిస్తారు. దారిలో కనపడే అనేక నదులకు నమస్కరించాలని చెబుతారు. నదులకు నమస్కరించడం మన భారతీయ సంప్రదాయమని, ప్రతి ఒక్కరూ వారి పిల్లలకు వీటిని నేర్పాలని వివరిస్తారు. అనంతరం ఆయన తాటక వధ వృత్తాంతాన్ని వివరించారు.

వికసిత్ యాత్ర

రాజానగరం: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలను చైతన్యపరుస్తూ నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర మండలంలోని పల్లకడియం, చక్రద్వారబంధంలో సోమవారం జరిగింది. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు బీజేపీ నాయకులు అడబాల గణపతిరావు, కాలేపు సత్యసాయిరామ్, నీరుకొండ వీరన్న చౌదరి, బండి సత్యప్రసాద్, గుర్రాల వెంకట్రావు, బోయిడి దుర్గారావు, ఆళ్ల శివనాగరాజు పాల్గొన్నారు.

అయోధ్యరాముని అక్షతల పంపిణీ



గోకవరంలో అయోధ్యరాముని అక్షతలు, కరపత్రాలు పంపిణీ చేస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

గోకవరం: అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని అయోధ్య నుంచి వచ్చిన రాముని అక్షతలు, కరపత్రాలను సోమవారం ప్రజలకు పంపిణీ చేశారు. స్థానిక దాసరి వారి రామాలయం వద్ద విశ్వహిందూ పరిషత్ రాజమహేంద్రవరం జిల్లా ప్రచార ప్రముఖ్ ఉంగరాల ఆదివిష్ణు ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుంచి వచ్చిన కార్యకర్తలకు వీటిని అందజేశారు. జనవరి 5వ తేదీ నాటికి ప్రతి ఇంటికి పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో బద్దిరెడి అవతార్‌బాబా, వరసాల ప్రసాద్, బద్దిరెడ్డి రాంబాబు(రెడ్డి), కొత్తపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ర్యాలీ

సీటీఆర్ఐ: తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్లు చేపట్టిన ఆందోళనలో భాగంగా సోమవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. రాజమండ్రి డివిజన్‌లోని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు స్థానిక హైటెక్ బస్టాండ్ నుంచి కంబాల చెరువు, దేవీచౌక్, గోకవరం బస్టాండ్, మున్సిపల్ కార్యాలయం మీదుగా సబ్ కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బేబీరాణి మాట్లాడుతూ సమ్మెపై ప్రభుత్వ వైఖరిలో మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



కోరుకొండ రోడ్డులో సుబ్రహ్మణ్యస్వామికి క్షీరాభిషేకం



కడియంలో రథాన్ని లాగుతున్న గిరజాల బాబు తదితరులు



హుకుంపేటలో పాములగుడి వద్ద భక్తుల రద్దీ



కొంతమూరు షణ్ముఖపీఠంలో భక్తులు

షష్ఠి మహోత్సవం.. ఆధ్యాత్మిక శోభితం

- సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకాలు
- తెల్లవారుజాము నుంచే భక్తుల బారులు

సీటీఆర్ఐ: వల్లీ దేవసేన సమేత సంతాన సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి మహోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయాలకు తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. కోరుకొండ రోడ్డులో వెలిసిన సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకోవడానికి వేలసంఖ్యలో తరలివచ్చారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయశాఖ, ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశాయి. కాగా.. స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. నగరంలోని గోదావరి గట్టున గల శృంగేరి జగద్గురు శారద మఠం – శంకర పీఠంలో అష్ట నాగ దేవత సహిత వల్లీ దేవసేన సంతాన సుబ్రహ్మణ్యస్వామికి విశేష పూజలు, అభిషేకాలు జరిగాయి. గాయత్రీ అక్షర పీఠంలో కొలువుతీరిన స్వామికి పూజలు నిర్వహించారు.

ఎంపీ భరత్ రామ్ పూజలు

సుబ్రహ్మణ్యస్వామి కరుణ, ఆశీసులు ప్రజలందరిపైనా ఉండాలని కోరుకున్నట్టు ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. కోరుకొండ రోడ్డులోని స్వామికి ఆయన ప్రత్యేక పూజలు, అభిషేకాలు



స్వామిని దర్శించుకుంటున్న ఎంపీ భరత్ రామ్

నిర్వహించారు. అలాగే సీఎం జగన్ పేరున అర్చన చేయించారు. ఆలయ అభివృద్ధికి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ ఇసుకపల్లి సుబ్రహ్మణ్యం, ఇసుకపల్లి శ్రీనివాసరావు చేస్తున్న కృషిని అభినందించారు.

భక్తిశ్రద్ధలతో షష్ఠి మహోత్సవం

కడియం: సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి మహోత్సవం మండలంలో ఘనంగా నిర్వహించారు. కడియం భ్రమరాంబికా మల్లేశ్వరస్వామి ఆలయంలోని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని దర్శనానికి భక్తులు బారులు తీరారు. వేమగిరి, జేగురుపాడు, మురమండ, దుళ్ల, వీరవరం గ్రామాల్లోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. సాయంత్రం కడియంలో షష్ఠి తీర్థం వైభవంగా జరిగింది. స్వామివారిని రథంపై ఊరేగించారు. మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు (బాబు), మల్లేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ ఆర్ఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా..

రాజమహేంద్రవరం రూరల్: హుకుంపేటలోని ప్రత్యక్ష నాగదేవత ఆలయంలో షష్ఠి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో నాగ దేవతాలయానికి (పాముల గుడి) వచ్చి అన్నపూర్ణ



హుకుంపేట పాములగుడిలో పూజలు

సమేత కాశీ నాగలింగేశ్వరస్వామిని పూజించారు. పాములు ప్రత్యక్షమైన పుట్ట వద్ద ఏర్పాటు చేసిన పుట్టకు పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు సింగిడి గంగరాజు, సింగిడి గంగాధర్, బాలిన వెంకటరత్నం తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

- కొంతమూరులోని అఫీషియల్ కాలనీలోని షణ్ముఖ పీఠంలో చక్ర సహిత వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి వేడుకలు స్కంద స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము నుంచి భక్తులు సంప్రదాయ దుస్తులతో గర్భాలయంలో మూల విరాట్‌కి క్షీరాభిషేకం నిర్వహించారు.
- **బొమ్మూరు వెంకటగిరికొండపై ఉన్న భూ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కామిని** ప్రసాద్ చౌదరి ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు నందూరి శ్రీకృష్ణపరమాత్మ ఏర్పాట్లను పర్యవేక్షించారు.
- తొర్రేడులోని రామలింగేశ్వరస్వామి ఆలయానికి తెల్లవారుజామునుంచే భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు దాసరి గోపాలకృష్ణ, సభ్యులు భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. సరస్వతీ బాలభక్త భజన సమాజం ఆధ్వర్యంలో భజన చేశారు.
- రాయుడుపాకలు గ్రామంలో వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం వడ్రి భరద్వాజశర్మ ఆధ్వర్యంలో విశేషంగా జరిగింది. నిర్వాహకులు శిష్టు శ్రీరామశాస్త్రి, నల్లమిల్లి సత్యనారాయణ, అల్లాడ రాజబాబు, అల్లాడ త్రిమూర్తులు, నల్లమిల్లి సుబ్బారావు, సుంకర సత్యనారాయణ (అబ్బులు) పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో షష్ఠి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సేంద్రియ ఉత్పత్తులతో సంపూర్ణ ఆరోగ్యం

రాజమహేంద్రవరం రూరల్: సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని డీఆర్‌డీఏ, వైఎస్సార్ క్రాంతి పథం ప్రాజెక్టు డైరెక్టర్ వీణాదేవి అన్నారు. ప్రతి ఉద్యోగి సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసి రైతులను ప్రోత్సహించాలన్నారు. హుకుంపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు, కూరగాయలు, ఆకుకూరల స్టాల్‌ను ఎంపీడీవో డి.శ్రీనివాసరావుతో కలిసి ఆమె ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయాల వద్ద సేంద్రియ ఉత్పత్తుల స్టాళ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ధవళేశ్వరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె.సుధాకర్, జిల్లా ఏడీపీఎం మహమ్మద్



సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్న డీఆర్‌డీఏ పీడీ వీణాదేవి, ఎంపీడీవో శ్రీనివాసరావు

వలీ, ఏపీసీఎస్ఎఫ్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సాకా వరలక్ష్మి, మార్కెటింగ్ అండ్ సర్టిఫికేషన్, ఏపీ సీఎస్ఎఫ్ ట్రైనింగ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో పేదలకు కార్పొరేట్ వైద్యం

రాజమహేంద్రవరం రూరల్: పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం మరింత చేరువచేయడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. శాటిలైట్ సిటీ గ్రామ పంచాయతీలో సోమవారం ఆయన చేతుల మీదుగా ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చందన నాగేశ్వర్ మాట్లాడుతూ వైద్యం ఖర్చు రూ.వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ వర్తించేలా సీఎం జగన్ మార్పులు చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ చేస్తున్నామన్నారు. ఉచిత వైద్యం పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతూ జగన్ చారిత్రాత్మక నిర్ణయం తీసు



మాట్లాడుతున్న కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్

కున్నారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి టి.కృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

తోటివారికి సాయపడడంలోనే సంతృప్తి

- ఎంపీ భరత్ రామ్
- ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సీటీఆర్ఐ: తోటివారికి సాయపడడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. స్థానిక సెయింట్‌పాల్స్ చర్చిలో కాటం జాన్ మోజెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రెండు దశాబ్దాలుగా క్రైస్తవులకు ప్రత్యేకించి శ్మశాన వాటిక లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడ్డారని, ఈ విషయాన్ని సీఎంకు వివరించి బొమ్మూరు కలెక్టరేట్ వెనుక గల ఆరెకరాలను మంజూరు చేయించగలిగానని చెప్పారు. జగనన్న వల్లే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, టీడీపీ వస్తే ఉన్న సంక్షేమ పథకాలు, వలంటీర్, సచివాలయ వ్యవస్థలను రద్దు చేయడం ఖాయమన్నారు. ఒక విజన్‌తో రాజమ



వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీ భరత్ తదితరులు

హేంద్రవరం నగరాన్ని అభివృద్ధి చేశానని చెప్పారు. ఎంపీ భరత్‌ను రజనీకాంత్ దంపతులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, ఎన్వీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ ఆరాధన

కడియం: జేగురుపాడులోని డి.పేతరు మెమోరియల్ చర్చిలో పాస్టర్ పరంజ్యోతి ఆధ్వర్యంలో



జేగురుపాడులో క్రిస్మస్ ఆరాధన

క్రిస్మస్ ఆరాధన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బైబిల్ వాక్యాలను విన్పించారు. యాక్షన్ సాంగ్స్, కేండిల్ సర్వీస్ నిర్వహించారు. జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ సుకుమార్ వాక్యసందేశాన్నిందించారు. అనంతరం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజేంద్ర, నాంచారి, శ్రీను నిరీక్షణరావు, రాజ్‌కుమార్, ఎలీషా, ప్రసాద్, దానియల్, వంశీ, కరుణకుమార్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయానికి సైనికుల్లా పనిచేయాలి

- ఏపీజీఅండ్‌బీసీ చైర్మన్ చందన నాగేశ్వర్
- వివిధ విభాగాలకు కార్యవర్గాల నియామకం

రాజమహేంద్రవరం రూరల్: మండలంలో నూతనంగా నియమించిన కమిటీలు రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ సీపీ విజయానికి సైనికుల్లా కృషి చేయాలని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పిలుపు నిచ్చారు. వైఎస్సార్ సీపీ రూరల్ నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం ఆయన అధ్యక్షతన రూరల్ మండల వివిధ విభాగాల నూతన కార్యవర్గాలను మండల జేసీఎస్ ఇన్‌చార్జి తాటికొండ విష్ణుమూర్తి, వైఎస్సార్ సీపీ సంయుక్త కార్యదర్శి పెయ్యల రాజేష్, కడియం జేసీఎస్ ఇన్‌చార్జి తాడాల చక్రవర్తి ప్రకటించారు. చందన నాగేశ్వర్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నూతన కమిటీలను నియమించామన్నారు.

వివిధ విభాగాల మండల అధ్యక్షులు

రాజమహేంద్రవరం రూరల్ మండల యువజన



వివిధ విభాగాల నూతన కమిటీలతో చందన నాగేశ్వర్ తదితరులు

విభాగం అధ్యక్షుడిగా పెనుమాక సునీల్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా పట్టపగలు వెంకటలక్ష్మి, రైతు విభాగం అధ్యక్షుడిగా పిన్నమరెడ్డి సూర్యచంద్రం, బీసీ సెల్ అధ్యక్షుడిగా తెల్లమేకల సూర్యకృష్ణ, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా సుందరపల్లి ప్రేమ్‌కుమార్ (అనిల్), ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా వాడపర్తి వెంకటేష్, ప్రచార విభాగం అధ్యక్షుడిగా ఉల్లింగి నవీన్ కుమార్, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడిగా చేటకాల చంటి, సేవాదళ్ విభాగం అధ్యక్షుడిగా దండంగి రామకృష్ణ శ్రీనివాస్ (ప్రభు), చేనేత విభాగం అధ్యక్షుడిగా ఏలూరి నాగబాబు, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా షేక్ మహబూబ్ బాజీ, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా నూకతట్టి వీర్రాజు, క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా చీరా రాజును నియమించారు. ఈ సందర్భంగా తాటికొండ విష్ణుమూర్తి మాట్లాడుతూ త్వరలో రాజమండ్రి రూరల్ మండల కమిటీ, మండల వాణిజ్య విభాగ కమిటీ, గ్రామ కమిటీలు ప్రకటిస్తారన్నారు.

ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

సీటీఆర్ఐ: స్థానిక లాలాచెరువు వద్ద గల గోవిందక్షేత్రంలో ధనుర్మాస వేడుకలు జనవరి 14వ తేదీ వరకూ వైభవంగా నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీమన్నారాయణ తెలిపారు. ఆయన సోమవారం ధనుర్మాస పూజల వివరాలను తెలియజేశారు. ప్రతి రోజూ ఉదయం 4.30 గంటలకు ఆరాధన, 5.15 గంటలకు గోత్రనామాలతో అర్చన, తిరుప్పావై సేవాకలమ్, నివేదన, మంగళ శాసనం నిర్వహిస్తామన్నారు. జనవరి 23వ తేదీ శనివారం ముక్కోటి ఏకాదశి, 30వ తేదీన నవనీ అలంకరణ, 14వ తేదీన గోదాకృష్ణుల కల్యాణం నిర్వహిస్తామన్నారు.

సచివాలయం కేంద్రంగా అభివృద్ధి పనులు

- లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధుల జమ
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: జగన్ పాలనలో సచివాలయం కేంద్రంగా రూ.కోట్లతో అభివృద్ధి జరుగుతోందని, లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా సంక్షేమ పథకాలు నిధులు జమ అవుతున్నాయని వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక సింహాచల నగర్, అంబేడ్కర్ నగర్–2 సచివాలయాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విజ్ఞులైన ప్రజలు గత ప్రభుత్వంలో, ప్రస్తుత జగనన్న ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని బేరీజు వేసుకోవాలన్నారు. జగనన్న పాలనలో జరుగుతున్న మేలును అర్థం చేసుకోవాలన్నారు. అంబేడ్కర్ నగర్–2 సచివాలయం పరిధిలో సుమారు రూ.22.39 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ య్యాయన్నారు. సింహాచలం నగర్ సచివాలయం పరిధిలో సుమారు 16.39 కోట్ల లబ్ధి చేరిందన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యం పరిధి రూ. 25 లక్షలకు పెంపు ఒక చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, క్లస్టర్ ప్రెసిడెంట్లు పెంకే సురేష్, మజ్జి అప్పారావు, బర్రే కొండబాబు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్



పిడింగొయ్యిలో పార్టీ పతాకాన్ని ఎగురవేస్తున్న విష్ణుమూర్తి తదితరులు

పేదల సంక్షేమమే ప్రధాన అజెండా

రాజమహేంద్రవరం రూరల్: పేదల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన అజెండా అని మండల జేసీఎస్ ఇన్‌చార్జి తాటికొండ విష్ణుమూర్తి అన్నారు. సోమవారం సాయంత్రం పిడింగొయ్యి గ్రామ సచివాలయం–1లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన సచివాలయ కన్వీనర్లతో కలిసి ప్రారంభించారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, మా నమ్మకం నువ్వే జగనన్న బుక్‌లెట్‌ను విడుదల చేశారు. విష్ణుమూర్తి మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలన్నారు. అనంతరం కవలగొయ్యి ముఖ్య కూడలిలో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. పంచాయతీ కార్యదర్శి ముదునూరి రూప్‌చంద్, మాజీ ఎంపీటీసీ కందిరెల్లి సత్తిబాబు, సచివాలయ కన్వీనర్లు తీగిరెడ్డి శ్రీనివాస్, జాజుల శ్రీనివాస్, పంచికట్ల మాధవ నాగేశ్వరరావు, మాదాబత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వచ్చే నెల నుంచి రూ.3 వేల పింఛన్

- అవ్వాతాతలకు జగన్ కానుక
- గడప గడపకూలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

సీతానగరం: జగన్ ప్రభుత్వం వచ్చే నెల నుంచి అవ్వాతాతలకు రూ.3 వేల పింఛన్ అందించనుందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. రఘుదేవపురం రవీంద్ర కాలనీలో సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు.

నవరత్నాలతో అందరికీ లబ్ధి

ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో అన్ని వర్గాల ప్రజలకూ లబ్ధి చేకూరిందన్నారు. ఏ గడపకు వెళ్లినా జగన్ పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారని, మళ్లీ సీఎంగా జగనే రావాలని కోరుకుంటున్నారన్నారు. అవ్వాతాతలకు జనవరి నుంచి పింఛన్ రూ.3 వేలు వస్తుందని, వైఎస్సార్ సీపీ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య పరిమితిని ఇప్పుడు రూ. 25 లక్షల వరకూ పెంచారన్నారు. గత ప్రభుత్వంలో రఘుదేవపురం అభివృద్ధికి రూ.1.20 కోట్లు కేటాయిస్తే, మన ప్రభుత్వంలో



రవీంద్ర కాలనీలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

ఇప్పటి వరకూ రూ.20.43 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టమన్నారు. మండలంలోని వైద్య అవసరాల నిమిత్తం రఘుదేవపురంలో రూ.8 కోట్లతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, పార్టీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు, సర్పంచ్ ఇందుగుమిల్లి చంద్రలీల, ఉప సర్పంచ్ పట్టపగలు విష్ణు ప్రసాద్, పార్టీ నాయకులు చలమళ్ల సుజీరాజు, పాలచర్ల అచ్యుత రామారావు, పంతుల శ్రీను, వెలమాటి కాశీ, చుండ్రు శ్రీను, నిడదవోలు శ్రీనివాస్, దాసరి బాబి, సుంకర సూర్యచంద్రం, పిండి రాధాకృష్ణ, గెద్దాడ త్రిమూర్తులు, పైడి రాజు పాల్గొన్నారు.

రైతులకు శనగ విత్తనాల పంపిణీ

రంగంపేట: మిచాంగ్ తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు తిరిగి పంట వేసుకునేందుకు వీలుగా 80 శాతం రాయితీపై శనగ విత్తనాలు సోమవారం అందించారు. సోమవారం రంగంపేట, చంద్రేడు, పెదరాయవరం, వడిశలేరు రైతుభరోసా కేంద్రాల వద్ద జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొల్లాటి ఇజ్రాయిల్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర చేనేత, రైతు విభాగాల కార్యదర్శులు పాలాటి నాగేశ్వరరావు, రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, అనపర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాచిన గోవిందరాజు, సొసైటీ అధ్యక్షుడు పోతుల బులి వీర్రాజులు రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు.

చిన్నారులకు మెనూ ప్రకారం భోజనం

సీతానగరం: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల వద్ద చిన్నారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా భోజనం అందిస్తున్నామని ఎంపీడీవో కె.రమేష్, తహసీల్దార్ పాగిరి కృష్ణారావు తెలిపారు. సోమవారం తాత్కాలిక సిబ్బందితో మండలంలోని అంగన్‌వాడీ సెంటర్ల వద్ద మెనూ ప్రకారం భోజనం తయారు చేసి పిల్లలకు భోజనం అందించారు. స్థానిక ఏఎస్ఎంలు, గ్రామ వలంటీర్ల పర్యవేక్షణలో అంగన్‌వాడీ సెంటర్లను తెరచి, పిల్లలకు భోజనం, బాలింతలు, గర్భిణులకు సరకులను అందించారు.